A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక




సంచిక :01 సంపుటి : 128 సోమవారం నవంబర్ 27- 2023 పేజీలు 4. వేల :4 /


# రాజధాని మార్పుపై జగన్ కన్ఫ్యూజన్.. తగ్గలేదా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 26:
ఏపీలో ఓ కొలిక్కి రాని చర్చ ఏదైనా ఉందా అంటే అది రాజధాని అంశమే అని చెప్పాలి. రాష్ట్రం విడిపోయి పదేళ్ళు కావొస్తున్నా ఇప్పటివరకు ఏపీకి స్థిర రాజధాని లేకపోవడం నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయమే.ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత తెలంగాణకు హైదారాబాద్ ఉమ్మడి రాజధానిగా విభజన చట్టల్లో పేర్కొనడం జరిగింది. ఇక 2014 ఏపీ ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబు నాయుడు రాజధానిపై గట్టిగానే దృష్టి పెట్టి అమరావతి కేంద్రంగా రాజధాని నిర్మాణం చేపట్టారు. దాంతో గత ప్రభుత్వం అమరావతినే రాజధానిగా పరిగణించి అక్కడ వేగంగా అభివృద్ది పనులను ప్రారంభించిది.కానీ 2019 ఎన్నికల తరువాత ప్రభుత్వం మారడం, అధికారంలో ఉన్న వైఎస్ జగన్ అమరావతి కాదని, మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం అది కూడా ఆచరణలోకి రాకపోవడంతో ఇప్పటికీ రాజధానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. అయితే వచ్చే ఎన్నికల నాటికి రాజధాని మార్పు చేసి తీరుతామని చెబుతున్నా వైసీపీ సర్కార్.. ఇప్పుడు విశాఖ కేంద్రంగా రాజధాని మార్పు చేసేందుకు రెడీ అవుతోంది. ఆ మద్య దసరా నుంచి విశాఖ కేంద్రంగా పాలన సాగుతుందని స్వయంగా జగన్మోహన్ రెడ్డే చెప్పినప్పటికి నిర్మాణ పనులు ఇంకా పెండింగ్ ఉండడంతో డిసెంబర్ నాటికి పోస్ట్ పోన్ చేశారు.

ఇక డిసెంబర్ కచ్చితంగా వైఎస్ జగన్ విశాఖ కేంద్రంగా పాలన సాగిస్తారని వైసీపీ నేతలు కుండబద్దలు కొడుతున్నారు. అయితే ఆల్రెడీ అభివృద్ది అయిన విశాఖ నగరానికి రాజధాని మార్చి ఇప్పుడు కొత్తగా ఏం అభివృద్ధి చేస్తారనే ప్రశ్న జగన్ సర్కార్ చుట్టూ తిరుగుతోంది. దీంతో గత ప్రభుత్వం మీద కక్ష పూరిత వైఖరి కారణంగానే జగన్ విశాఖకు రాజధాని షిఫ్ట్ చేస్తున్నారే తప్పా అభివృద్ధి కోసం కాదనే అభిప్రాయం చాలమందిలో వ్యక్తమౌతోంది. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో వైసీపీని గట్టిగానే దెబ్బ తీసే అవకాశం ఉంది. అందుకే రాజధాని మార్పు విషయంలో జగన్ పునః ఆలోచన చేయాలా ? లేదా మార్పు చేయాలా ? అనే డైలమాలో ఉన్నారట. మరి ఈ విషయాలపై క్లారిటీ రావాలంటే డిసెంబర్ వరకు ఎదురు చూడాల్సిందే.



# నేడు సోమవారం ఢిల్లీకి చంద్రబాబు.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 26: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీ వెళ్తున్నారు. సుప్రీంకోర్టు న్యాయవాది సిదార్ధ లూథ్రా కుమారుని వివాహం ఆదివారం, రిసెప్షన్ సోమవారం జరగనుంది. హెూటల్ రీజెన్సీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. లూథ్రా గత కొన్నేళ్లుగా చంద్రబాబుకు సన్నిహితులు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఆహ్వానం మేరకు తన సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు ఈ రిసెప్షన్‌కు హాజరు కానన్నారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు. మంగళవారం (28వ తేదీ) వరకు ఆయన ఢిల్లీలోనే ఉంటారు.కాగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై ఈ నెల 28న (మంగళవారం) సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ సతీశ్‌చంద్ర మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం విచారించనుంది. స్కిల్ కేసులో ఏపీ హైకోర్టు చంద్రబాబుకు ఇటీవల రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయగా, ఈ తీర్పుపై సుప్రీం కోర్టులో సీఐడీ సవాల్ చేసింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో హైకోర్టు తన పరిధి దాటిందని పిటిషన్‌లో సీఐడీ పేర్కొంది..



# ఢిల్లీ కాలుష్యం అంతా హైదరాబాద్‌ను కమ్మేసింది

### -: మంత్రి హరీశ్ రావు వ్యంగ్యం

ఢిల్లీ కాలుష్యాన్ని మరో మూడు రోజులు భరించాల్సి ఉంటుందని మంత్రి హరీశ్ రావు వ్యంగ్యం ప్రదర్శించారు. రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇటీవల ఢిల్లీ కాలుష్యం అంతా హైదరాబాద్‌ను కమ్మేసిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఢిల్లీ నుంచి వచ్చిన.. వస్తున్న నేతలు అందరూ మూడు రోజుల తర్వాత కనిపించరని వ్యాఖ్యానించారు. ఈ మూడు రోజులు ఢిల్లీ కాలుష్యాన్ని భరించాల్సిందే అంటూ బీజేపీ, కాంగ్రెస్ నేతలపై హరీశ్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ మూడోసారి కచ్చితంగా గెలుస్తుందని హరీశ్ ధీమా వ్యక్తం చేశారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ కరెంట్ కోతలు తప్పవని హెచ్చరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ ఎంతగా అభివృద్ధి చెందిందో గమనించాలన్నారు. ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని పాటలు పాడుకునే వారమని, ఇప్పుడు నేను వెళ్త బిడ్డా సర్కారు దవాఖానాకు అని పాడుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిచాక పేదలకు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆలోచించి సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవి

## -అమిత్ షా



ఈ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తల్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ పదేళ్ల పాలన పూర్తిగా అవినీతిమయమైందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యేలు, మంత్రులు భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు ప్రజల పనులు చేయకుండా దందాలు చేయడమే ఆ పార్టీ ఎమ్మెల్యేల విధానంగా మారిందని మండిపడ్డారు.బీజేపీ గెలిస్తే మక్తల్, నారాయణపేటలలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అవినీతి వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శించారు. కేసీఆర్‌ను ఇంటికి సాగనంపే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా బీఆర్ఎస్‌కు వేసినట్లే అవుతుందని, వారు కేసీఆర్‌కు అమ్ముడుపోతారని ఆరోపించారు.

# నేటి నుండి యువగళం పాద యాత్రప్రారంభం.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 26:
సోమవారం నుంచి టిడిపి యువనేత నారా లోకేశ్ మళ్లీ యువగళం పాదయాత్ర మళ్ళీ చేయనున్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ జనగళమే యువగళంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాద యాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టబోతోంది.సీఎంజగన్మోహన్ రెడ్డి అరా చకపాలన,అవినీతి బాగో తాన్ని ఎండగడుతున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనా యించి జైలుకు పంపడంతో అనివార్య పరిస్థితుల్లో సెప్టెంబర్ 9వ తేదీన కోన సీమలోని రాజోలు నియో జకవర్గం పొదలాడ వద్ద యువనేత లోకేశ్ పాద యాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు.తర్వాత దేశరాజధాని డిల్లీలో జగన్మోహన్ రెడ్డి అరాచకపర్వంపై న్యాయపోరాటం చేస్తూనే యువనేత లోకేశ్ జాతీయస్థాయి నేతల మద్దతు కూడగడుతూ జాతీయ మీడియాలో తమ గళాన్ని బలంగా విన్పించారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న తీరును ఆమె దృష్టికి తెచ్చారు.అధినేతను అక్రమంగా నిర్బంధించి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకున్న జగన్ అండ్ కో కుట్రలను పటాపంచలుచేస్తూ న్యాయ దేవత ఆశీస్సులతో చంద్రన్న త్వరలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారు.
తాజా పరిణామాలను పార్టీ పెద్దలతో చర్చించిన యువనేత లోకేశ్%ా% అన్ని అడ్డంకులను అధిగమించి రేపు సోమవారం నుంచి గతంలో పాదయాత్ర నిలుపుదల చేసిన రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి యువగళాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించారు.



# బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిపై కేసు నమోదు



కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదయింది. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు మద్దతిస్తున్నావంటూ తనను రాళ్లతో, కర్రలతో కొట్టారంటూ కూర నరేశ్ అనే కాంగ్రెస్ కార్యకర్త నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో నరేందర్ రెడ్డితో సహా ఎనిమిది మందిపై ఐపీసీ 307తో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇందులో పట్నం నరేందర్ రెడ్డిని ఏ1గా చేర్చారు. ఈ నెల 24వ తేదీన తనపై దాడి చేశాడని కూర నరేశ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే తన ఫోన్, బైక్ తాళంచెవి, మూడు తులాల బంగారు గొలుసు, రూ.20వేల నగదు లాక్కున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆమె కాలంలో ఘోరమైన పరిస్థితులు ఉండేవి: కేసీఆర్

ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క వర్గం ప్రజలూ బాగుపడలేదని, ఆమె కాలంలో ఘోరమైన పరిస్థితులు ఉండేవని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఖానాపూర్, జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో ఎమర్జెన్సీ విధించింది ఇందిరమ్మ హయాంలోనే అని, 400 మందిని కాల్చి చంపింది కూడా ఆమె హయాంలోనే అని కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నీటిపై కూడా పన్ను విధిస్తే, దానిని తాము రద్దు చేశామని చెప్పారు. ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదని, ఆయనకు దేవుడు చాలా డబ్బులు ఇచ్చాడని, అమెరికాలో సాఫ్ట్ వేర్ కంపెనీ ఉందని తెలిపారు. తాను పిలిస్తేనే ఆయన రాజకీయాల్లో వచ్చారన్నారు. జాన్సన్ నాయక్‌ను గెలిపిస్తే ఖానాపూర్ నియోజకవర్గంలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ గెలిచేది లేదు.. సచ్చేది లేదని దాని పని మటాష్ అని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ ఈ పదేళ్లలో ఏం చేసిందో ఆలోచించి... ప్రజలు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున కూడా ఓటు వేయవద్దని హెచ్చరించారు. "జాన్సన్ నాయక్ నా కొడుకు రామ్ (కేటీఆర్) కు క్లాస్‌మేట్. మొన్న రామ్ ఇక్కడికి వచ్చినప్పుడు ఖానాపూర్‌ను దత్తత తీసుకుంటానని చెప్పినట్లు తెలిసింది. ఇక రామారావు దత్తత తీసుకున్నాక మీకేం తక్కువవుతుంది? కాబట్టి మీరు జాన్సన్ నాయక్‌కు ఓటేస్తే నాకు వేసినట్టే లెక్క. మంచి మెజారిటీతో జాన్సన్ నాయక్‌ను గెలిపించండి" అని కోరారు. నీలాంటి యువకుల వల్ల ప్రజలకు మంచి జరుగుతుందని చెబితే జాన్సన్ నాయక్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు.



## భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే శిల్పా రవి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నంద్యాల ప్రజలకు ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి శుభాకాంక్షలుతెలియజేశారు.ముందుగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం లో ఉన్న డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమన్యాయం అందించే ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన రాజ్యాంగం మనదని ఆయన కొనియాడారు. ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ రూపకర్తల ఆశయాల అమలుకు వైస్సార్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వర రెడ్డి రాష్ట్ర దృశ్యకళాల డైరెక్టర్ సునీత అమృతరాజ్ ఎంపీపీ శెట్టి ప్రభాకర్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ పామ్ శవాలి, వైసీపీ కౌన్స లర్స్ మెస చంద్రశేఖర్,భాషీద్,వైసీపీ నాయకులు అమృత రాజ్,దిలీప్ ,ఎద్దు రవి,అంజి,బాబురావు,పైలెట్,కారు రవికుమార్,ఎర్రన్న,మహేష్,తదితరులు పాల్గొన్నారు

## ఆర్ ఎస్ యు9వ రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన.
## - డాక్టర్ ఓబుల్ రెడ్డి




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
జనవరి 7.8 తేదీలలో కడప నగరం వైయస్సార్ ఆడిటోరియంలో జరుగుతున్న రెవల్యూషనరీ విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ 9వ రాష్ట్ర మహాసభల లోగోను కడప నగరం స్థానిక జాప్ ఆఫీసులో డాక్టర్ ఓబుల్ రెడ్డి ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి లోగో విడుదల చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితో పాటు విద్యరంగ సమస్యల పరిష్కారం ఉద్యమించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన నిధులను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయడం సరి కాదని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మటం లేక ప్రైవేటీకరణ చేయడం అనేది సహజంగా మారినదని దీనివలన భవిష్యత్తు తరాలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని తెలిపారు. ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ కడప నగరంలో జనవరి 7.8 తేదీలలో జరుగుతున్న ఆర్ ఎస్ యు రాష్ట్ర మహాసభలు ఘనంగా జరుగుతున్నాయని. 250 మంది ప్రతినిధులు రెండు రోజులపాటు జరుగుతున్న ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలలో అన్ని జిల్లాల ప్రతినిధులు జిల్లాల వారీగా అనేక అంశాలను చర్చించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, కేంద్రంలో ఉన్న పరిస్థితులతో పాటు విద్యా రంగానికి జరుగుతున్న అన్యాయం, నిరుద్యోగ యువతకు జరుగుతున్న అన్యాయ%శీ% తో విభజన చట్టం హామీలు విశాఖ ప్రైవేటీకరణ పై పాటు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఆర్ ఎస్ యు అన్ని జిల్లాల నాయకత్వంతో పాటు తెలిపారు. విద్యావత్తలు మేధావులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు క్రిష్ణ రెడ్డి నెల్లూరు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, సత్య సాయి జిల్లా అధ్యక్షులు చరణ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు బిమేష్ గుంటూరు జిల్లా అధ్యక్షులు రాజు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు కడప జిల్లా ఉపాధ్యక్షులు చెన్నకేశవరెడ్డి కడప నగర అధ్యక్షులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## భీమలింగేశ్వర స్వామి దేవస్థానంలో జ్వాలాతోరణం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
నంద్యాల పట్టణంలో వేసిన శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం( మూలమట్టం ) నందు నవంబర్ 26 వ తేదీన కార్తీక పౌర్ణమి కృత్తికా నక్షత్రం సందర్భముగా జ్వాలా తోరణం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రామాంజనేయ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జ్వాలా దీపం వెలిగించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో హాజరైనటువంటి భక్తులకు దేవుని యొక్క కృపా కటాక్షములు ఎల్లవేళ ఉండి. ప్రజలంతా కూడా ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండాలని దేవుని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానందిలో నందీశ్వరాభిషేకం.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 26:



కార్తీకమాసం సందర్భంగా మహానంది ఆలయంలో శివుడి వాహనమైన నందీశ్వరుడి అభిషేకాలు నిర్వహించారు.నంద్యాల జెడ్పీటీసీ గోపవరం గోకుల కృష్ణారెడ్డి కుటుంబసభ్యులు,బందు మిత్రులతో కలసి పూజలు నిర్వహించారు.ప్రతి ఏటా శ్రీ కాళహస్తిలో నిర్వహించే మాదిరిగా మొట్ట మొదటి సారి గోకుల కృష్ణారెడ్డి అధ్వర్యంలో ఆదివారం కార్తీక శుద్ధ త్రయోదశి,శుక్ల ప్రదోషం సందర్భంగా ఘనంగా నందీశ్వరాభిషేకం,ప్రదోష కాలర్చనలు నిర్వహించారు.కార్తీకమాసంలో శివుడు వాహనమైన నంది కి అభిషేకాలు చేయడం వల్ల ప్రజలందరూ కరవు కాటకాలు లేకుండా సుభిక్షంగా వుండేందుకు నందికి పూజలు చేయడం విశేషం అన్నారు.వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య సుగంధ ద్రవ్యాలు కుంకుమ,పసుపు,గంధం తదితర పూజా వస్తువులతో అభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోకుల కృష్ణా రెడ్డి మాట్లాడుతూ దైవ సంకల్పంతో మహానందిలో నంది కి అభిషేకం చేసే అదృష్టం లభించింది అన్నారు.ప్రజలందరూ ఇబ్బందులు పడకుండా,సరైన సమయంలో వర్షాలు కురిసి పంటలు పండి సుభిక్షంగా ఉండాలని అన్నారు.ప్రజలందరికీ శివయ్య ఆశీస్సులు లభించాలని అన్నారు.

## పాండురంగాపురంలో పలు అభివృద్ధి పనులు ప్రారంబించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
సంద్యాల మండలం పాండురంగాపురం గ్రామంలో ఆదివారం 35 లక్షలతో గ్రామ సచివాలయం, 53లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజ్, నిర్మాణ పనులను ఎమ్మెల్యే శిల్పరవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఘనంగా ప్రారంభించారు. అలాగే గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంతంలో 88లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్, పైప్ లైన్ 'నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అదే విధంగా పాండురంగాపురం గ్రామం మరియు కానాల గ్రామాల మధ్య కోటిని లక్షల వ్యయంతో నిర్మించనున్న రహదారి నిర్మాణానికి భూమిపూజ ఎమ్మెల్యే నిర్వహించారు. నంద్యాల మిట్నాల, గుంతనాల, లింగాల గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను 2కోట్ల నిధులతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నంద్యాల మండల పాండురంగాపురం గ్రామంలో 86లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంతంలో 88లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్, వైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామన్నారు. రైతుల అభ్యర్ధన రకు పాండురంగాపురం గ్రామం మరియు కానాల గ్రామాల మధ్య కోటి 3లక్షల వ్యయంతో రహదారి నిర్మాణానికి భూమిపూజ ఎమ్మెల్యే నిర్వహించారున్నారు. టెండర్ల జరిగిందని, త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల మిట్నాల, గుంతనాల, లింగాల గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను 2కోట్ల నిధులతో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి ,నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్ ఎంపిటిసి లక్ష్మి ,గ్రామ సర్పంచ్ డోలావతి, వైఎస్సార్సీపీ నాయకులు ఉమామహేశ్వర రెడ్డి, అప్పిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, పున్నారెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ ఈఓ ఆర్డీ, తదితరులు పాల్గొన్నారు.





## మెడిక్యూర్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



ఆంధ్ర ప్రగతి గాజులపల్లి నవంబర్26:
గాజులపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్ నందు ఆదివారం నాడు నంద్యాల మెడిక్యూర్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో దాదాపు గ 150 పై మంది ప్రజలు వినియోగించుకున్నారు. పాల్గొన్న వారికి బీపీ,షుగర్ ,గుండె వ్యాధి, మరియు మోకాళ్ళ నొప్పులు సంబంధిత సమస్యలకు ఉచితంగా బీపీ, షుగరు, ఈసీజీ మరియు బిఎండి పరీక్ష ( ఎముకల సాంద్రత పరీక్ష ) నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.అలాగే చిన్న పిల్లలలోను కడుపులో నొప్పికి, సీజనల్ జ్వరాలకు,దగ్గు, అయాసనికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.ఉదయ బిందు, డాక్టర్.సునీల్ బాబు, డాక్టర్.శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్.రమేష్, నంద్యాల మెడికూర్ హాస్పిటల్ మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ మసూల్దార్ అబ్దుల్ రహమాన్, హిస్పిటల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొని ఉచిత వైద్య శిబిరంను విజయవంతం చేశారు.

## నవంబర్ 27 వ తేదీ న జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం రద్దు.

-జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:



సోమవారం 27-11-2023 న కొన్ని అనివార్య కారణాల వల్ల నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో లిపోలీసు స్పందన కార్యక్రమము"ను తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో (బొమ్మలసత్రం దగ్గర) జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమము కు రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు స్పందన కార్యాక్రమం జరుగకపోయిన జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ ల యందు,అన్నీ సీఐ మరియు డి.ఎస్.పి కార్యాలయాలలో పోలీసు స్పందన కార్యాక్రమం జరుగుతుంది. కావున జిల్లా ప్రజలు గమనించి నవంబర్ 27 వ తేదీ సోమవారం రోజున పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయాలలో ఫిర్యాదిదారులు ఫిర్యాదు చేయవచ్చునని జిల్లా ఎస్పీ తెలియజేశారు.
వచ్చే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు స్పందన కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేశారు .

## పేకాట స్థావరంపై దాడి 06 మంది అరెస్ట్ 10 మంది పరారీ.

**-8,32,100/- రూపాయలు నగదును, 2మోటర్ సైకెల్స్, 5 మొబైల్స్ మరియు 52 పేకముక్కలు స్వాధీనం.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
నంద్యాల జిల్లా ఎస్పి కె. రఘువీర్ రెడ్డికి రాబడిన సమాచారం మేరకు వారి ఆదేశాలమేరకు రాబడిన కచ్చితమైన సమాచారం తో ఫ్యాక్షన్ జోన్ సీఐ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసులు మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది మహానంది మండలం గాజులపల్లె సమీపంలోని అంకి రెడ్డి చెరువు గట్టు వద్ద కొంత మంది పేకాట ఆడుతుండగా వారిపై రైడ్ చేసి ఆరుగురు నీ పట్టుకుని విచారించగా వారు అందర్-బాహర్ అను పేకాట జూదం ఆడుచున్నరని తెలపడం తో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 8,32,100/- రూపాయలు నగదును, 2మోటర్ సైకెల్స్,5 మొబైల్స్ మరియు 52 పేకముక్కలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగింది. మరో 10 మంది పరారీలో ఉన్నారనీ వారిని కూడా త్వరలో అరెస్టు చేయడం జరుగుతుంది.

# వసంతలక్ష్మి ,రమేష్ లా పట్టాను తక్షణమే రద్దు చేయాలి.




ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 26:.
వసంత లక్ష్మి ఆమె భర్త రమేష్ ల లా పట్టాను తక్షణమే రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా ఉరవకొండ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేస్తున్న వసంతలక్ష్మి , శ్రీకాకుళంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేస్తున్న ఆమె భర్త రమేష్ లు ఇద్దరు ఒక ముస్లిం మైనర్ బాలికను ఏడాది క్రితం ఇంట్లో పనికి పెట్టుకున్నారు. నవంబర్ 16వ తేదీన రాత్రి ఒంటి నిండా గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న బాలికను వసంతలక్ష్మి అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించారు. బాలికను పరీక్షించిన వైద్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. బాలిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్న సమాచారం తెలుసుకున్న ప్రజా సంఘాలను కానీ మహిళా సంఘాలను కానీ బాలికను చూసేందుకు అవకాశం లేకుండా దాదాపు వారం రోజులుగా బాలిక పరిస్థితి గురించి ఏ విషయం చెప్పకుండా గోప్యంగా బాలికకు వైద్య చికిత్స అందిస్తున్నారు. కనీసం బాలిక తల్లిని కూడ కలవకుండా మహిళా సంఘాలను కట్టడి చేయడంలో పోలీసుల ఆంతర్యం ఏమిటి అని ఆమె ప్రశ్నించారు. న్యాయవాద వృత్తిలో ఉంటూ చట్టాన్ని ఉల్లంఘించి ఒక ముస్లిం మైనర్ బాలికను ఇంట్లో పనికి పెట్టుకొని బాలికను మానసికంగా వేధించటం బాలికపై క్రూరంగా దాడి చేయడం క్షమించరాన్ని నేరమని ఆమె తెలిపారు. శరీరం అంతా గాయాలతో బాలిక గత వారం రోజులుగా నరకయాతన అనుభవిస్తున్న పరిస్థితి చూస్తే ఆవేదన కలుగుతుందని, మరోపక్క తీవ్ర ఆగ్రహం కూడా కలుగుతుందని ఆమె అన్నారు. బాలికపై అత్యాచారం జరిగిందనడానికి అమ్మాయి శరీరంపై ఉన్న గాయాలే సాక్ష్యం అని ఆమె తెలిపారు.వసంత లక్ష్మి ఆమె భర్త రమేష్ మరియు శేఖర్ లను పోలీసు కస్టడీకి తీసుకొని విచారించి వాస్తవాలను రాబట్టాలని అనంతపురం జిల్లా ఎస్పీ ని ఆమె కోరారు. ముస్లిం మైనర్ బాలిక పై దాడి చేసి క్రూరంగా హింసించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వసంతలక్ష్మి ఆమె భర్త రమేష్ లపై రాష్ట్ర బార్ కౌన్సిల్ క్రమశిక్షణా చర్యలు చేపట్టి తక్షణమే వారి లా పట్టాను రద్దు చేయాలని ఆమె కౌన్సిల్ సభ్యులను కోరారు.

# దేదీప్యమానంగా యాగంటిలో కార్తీక పౌర్ణమి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 26:
ఎర్రమల పర్వత గిరుల్లో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దంపతుల ఆకాశ మహాదీపోత్సవం.దేవస్థానం ప్రాంగణంలో లక్ష దిపోత్సవంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు.బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమమహేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కార్తిక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి దంపతుల, ఆయన కుమారుడు కాటసాని శివ నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో క్షేత్రానికి ఎగువన ఎర్రమల పర్వత గిరుల్లో శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ, దాతల సహకారంతో స్తూపంవద్ద సాయంత్రం 5.30 ని.లకు ఆకాశ మహాదీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానంలో 6.30 ని.లకు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు లక్ష దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.





కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఆలయంలో పూజలు చేసి దీపోత్సవంలో పాల్గొన్నారు. మహాదీపోత్సవం కార్యక్రమంలో , లక్ష డిపోత్సవం లో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఉమ్మడి కర్నూల్, నంద్యాల జిల్లాల జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కాటసాని ప్రసాద రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి, కాటసాని రమాకాంత రెడ్డి, పారిశ్రామిక వేత్త దోనపాటి యాగంటిరెడ్డి, మల్కి రెడ్డి దస్తగిరి రెడ్డి, రామారెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆలయ పాలకమండలి,సిబ్బంది సభ్యుల పాల్గొన్నారు.

# సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలపై తలపెట్టిన కార్యాచరణకు సిద్ధం కండి.

### -బికే.మల్లికార్జున రెడ్డి పిలుపు

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 26:
గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి తలపెట్ట దలచిన ఆందోళనకు సిద్ధం కావాలని గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే మల్లికార్జున రెడ్డి పిలుపు నిచ్చారు.
ఆదివారం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్ నందు ఆ సంఘ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ, వార్డు గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి అవినీతి రహితంగా,నేరుగా, త్వరతిగతిన ప్రజలకు సేవలందాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల నందు19 శాఖల ఉద్యోగులను నియమించి వారి ద్వార ప్రజలకు మెరుగైనటువంటి సేవలును అందించేందుకుగాను నూతన వ్యవస్థను తీసుకు వచ్చిందని వారన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడు లేని విధంగ ఏకకాలంలో దాదాపు లక్ష 37 వేల ఉద్యోగాలు కల్పించిందని వారన్నారు.
అయితే సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నారని అయితే ఒక్క ఎనర్జీ సెక్రటరీలను విస్మరించి వారి బ్రతుకులను గాలిలో దీపాలుగా మార్చివేస్తున్నారని వారన్నారు.
అందరిలాగే సచివాల వ్యవస్థలో భాగంగా ఎనర్జీ అసిస్టెంట్ లను కూడా నియమింపబడ్డదని అందరికీ వర్తించే పనివేళలు, సెలవులు వర్తిస్తాయని అవేవి




వర్తింప చేయకుండా విద్యుత్ సంస్థలు బ్రిటిష్ చట్టాలను అమలు చేస్తూ బానిసలకన్నా హీనంగా పనిచేయిస్తున్నారని వారు వాపోయారు.
సచివాల వ్యవస్థ ఏర్పాటు అయ్యి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేటికి కూడా మెడికల్ ఈ ఎల్ తో పాటు సాధారణ సేవలకు కూడా అమలు కావడంలేదని నో వర్క్ నో పే అంటూ జీతాలలో కోత విధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పగలు, రాత్రి, పండుగ, ఆదివారం అన్న తేడా లేకుండా వారి యొక్క సర్వీసు రూల్స్ ప్రకారం 24/7 పనిచేయిస్తూ మానసికంగా ఒత్తిడికి గురిచేసి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 140 మంది సచివాలయ ఎనర్జీ సెక్రటరీల మరణానికి కారణం అవ్వడమే కాకుండా మరో 300 పైబడి అంగవైకల్యం చెందడానికి బాధ్యులయ్యారని వారన్నారు.
విద్యుత్ సంస్థలు సచివాలయ ఉద్యోగుల కన్నా ఏ ఒక్క రూపాయి కూడా అదనంగా ఎనర్జీ సెక్రటరీలకు చెల్లించడం లేదని వారన్నారు. వారి యొక్క విధానాల ప్రకారం వారి ఉద్యోగులకు ఇచ్చే ఇతర అలవెన్సులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అవి ఇవ్వకుండా విద్యుత్ ఉద్యోగులు సకాలంలో ప్రజలకు సర్వీసును అందించకపోతే వేసే ఫైన మాకు వేస్తూ మా జీతాల నందు కోతలు మాత్రం విధిస్తున్నారని వారు ఆపోయారు.
ఇప్పటికైనా సచివాలయ వ్యవస్థ మమ్మల్ని సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని లేదా విద్యుత్ సంస్థలోని ఉద్యోగులకు అమలు చేస్తున్న పాత సర్వీస్ రూల్స్ నే అమలు చేసి విద్యుత్ ఉద్యోగులుగా నన్న గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.
ఏ.పీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి, ఏఐటీయూసీ నంద్యాల నగర కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎనర్జీ అసిస్టెంట్లు గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని వీరి పరిస్థితి రోజుకో సంఘటన వారానికి ఒక మరణంగా తయారైందని వారు విమర్శించారు మీరు చేసే కార్యక్రమానికి మా యొక్క సంపూర్ణమైన మద్దతు ఉంటుందని వారన్నారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయండి.

### -పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి జిల్లా కలెక్టర్.

ఆంధ్ర ప్రగతి అవుకు/నంద్యాల, నవంబర్ 26:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 30 వ తేదీ అవుకు పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా అప్పగించిన పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అవుకు రెండో టన్నెల్ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డోన్ ఆర్డిఓ వెంకట రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్, మరియు ఆర్అండ్బి అధికారులు మంత్రి వెంట ఉన్నారు.ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అవుకు టన్నెల్ నుండి 600 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ పరిశీలిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు వున్న రహదారిని మంత్రి పరిశీలిస్తూ గుంతలు లేకుండా చదును చేయాలన్నారు. హెలిప్యాడ్ వలయం చుట్టూ ఐరన్ బాడికేడింగు తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి అవుకు టన్నెల్ వరకు రోడ్డు కిరివైపులా బారికేడింగు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ సమీపంలో సేఫ్ రూమ్, టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆ ఆర్డిఓను ఆదేశించారు.గోరుకల్లు నుంచి 20వేల క్యూసెక్కుల సామర్థ్యంతో 60 కి.మీ పొడవున వరద కాలువ, కొనసాగింపుగా అవుకు సొరంగం తవ్వకం పనులు పూర్తి చేసినట్లు ఇరిగేషన్ అధికారులు మంత్రికి నివేదించారు.





# మహానంది క్షేత్రంలో వైభవంగా జ్వాలా తోరణం మహోత్సవం.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 26:
మహానంది క్షేత్రంలో అత్యంత వైభవంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి దంపతులతో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా కార్తీక పౌర్ణమి సందర్భంగా క్షేత్రంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజల అనంతరం ఆదివారం సాయంత్రం జ్వాలాతోరణ కార్యక్రమాన్ని అశేష భక్త జనవాహిని మధ్య వేద మంత్రో చరణాలు మంగళ వాయిద్యాల మధ్య వేద పండితులు రవి శంకర్ అవదాని నాగేశ్వర శర్మ శాంతారామ్ భట్ ఆధ్వర్యంలో జ్వాలాతోరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ముఖ్యంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని ధ్వీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఎన్నడూ లేని విధంగా వాహనాలు ఆలయ ప్రాంగణం మరియు గరుడ నంది ఆలయం వరకు నిలుపుదల చేసి ఉంచడం విశేషం.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సహస్ర దీపోత్సవాలు.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 26:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సహస్ర దీపోత్సవాలను శ్రీ సేవ సమితి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భార్గవ్ ఆచార్యులు వేదోక్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గర్భగుడిలో గణపతి పూజతో పాటు పలు రకాల పూజలు నిర్వహించారు.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి తొలి హారతినిచ్చి ఆహ్వానించారు. గ్రామంలోని భక్తులు తరలివచ్చి ధ్వజ స్థంభం వద్ద సహస్ర దీపాలు వెలిగించి,జన్మ సార్ధకత కోసం కార్తీక దీపారాధన చేసారు.




# రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత.

### -జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 26:
రాజ్యాంగ పరిరక్షణ - మన అందరి బాధ్యత అని, ఇందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని డిఆర్ఓ పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి డిఆర్ఓ, ఇతర జిల్లాధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ పుల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి భారతీయుడు కృషి చేయాలన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి.. రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని 26 నవంబర్ 1949న జాతికి అంకితం చేసి.. రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా డా.బి.ఆర్. అంబెద్కర్ నిలిచారన్న విషయాన్ని మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇదే రోజును జాతీయ న్యాయ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాలను కూడా నిర్వహించడం జరుగుతూ ఉందని పేర్కొన్నారు. త్యాగం, కృషి, పట్టుదల, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అకుంఠిత దీక్షాదక్షతలకు.. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ నిలువెత్తు నిదర్శనం అన్నారు.
అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి భారత రాజ్యాంగ ప్రస్తావన చదివి వినిపిస్తూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, పశుసంవర్ధక అధికారి, కలెక్టరేట్ ఏవో, సెక్షన్ల సూపెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం రద్ద

### -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ .




ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 26:
ఈనెల 27వ తేదీ నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.
జిల్లా కేంద్రంలో మినహా అన్ని మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో యథాతథంగా "జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మన ఓట్లు మనం వేసుకుందాం.. మన అభివృద్ధి మనమే చేసుకుందాం.

**- కుట్రలతో మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పండి - ఓట్లేసి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి**

**- అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా.**

**-నీలం మధు ముదిరాజ్. పటేల్ గూడా లో బీఎస్పీ ఎన్నికల ప్రచారం.**

(పటాన్ చేరు

మన ఓట్లు మనమే వేసుకొని మన అభివృద్ధి మనమే చేసుకుందామని బీఎస్పి పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.
అదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం తోనే బడుగులకు రాజ్యాధికారం వస్తుందన్నారు. మనం రాజకీయంగా ఎదిగితే తమ రాజకీయ భవిష్యత్తు అంధకారంలో పడుతుందని భయంతో కొందరు నాయకులు కుట్రలు చేసి మనల్ని అణచివేస్తున్నారని ఆరోపించారు. మనల్ని ఎదగకుండా కుట్రలు చేసిన బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలకు తెలియచెప్పారు. ఒక పేద ఇంటి బిడ్డగా తనకు అందరి సమస్యలు తెలుసని తనకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పటేల్ గూడను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలైన రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,పార్కుల నిర్మాణం,చేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో అవరోధంగా మరీనా పరిశ్రమల కాలుష్యాన్ని కంట్రోల్ చేస్తానని తెలిపారు.
తనకు ఒక్క అవకాశం ఇస్తే పటాన్ చెరు నియోజకవర్గ రూపురేఖలు మార్చుతానని, దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని భరోసా ఇచ్చారు. పేదరికం లేని పటాన్ చెరు కోసం మన భావితరాల భవిష్యత్తు కోసం నవంబర్ 30వ తారీఖున జరిగే ఎన్నికలలో బీ ఎస్పీ పార్టీ ని బల



పరచి ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, కాలనీ వాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాట శ్రీనివాస్‌గౌడ్ వైపు ధర్మం ఉంటే.. మహిపాల్ వైపు అధర్మం

**- అవినీతిపరుడు మహిపాల్‌రెడ్డి**

**-టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**





(పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అత్యంత అవినీతిపరుడని, అక్రమంగా రూ.వేల కోట్ల ఆస్తులు సంపాదించారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ ప్రచార రోడ్డు షో కార్యక్రమానికి హాజరై కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రోడ్డు షోకు వేలాదిగా జనం తరలిరావడంతో ఇస్నాపూర్ చౌరస్తా జనసంద్రంగా మారిపోయింది. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గూడెం మహిపాల్ రెడ్డిని తన తమ్ముడితో కలిసి చేసిన అక్రమాలు, అసైన్డ్ భూముల కబ్జాలు, రౌడీయిజాన్ని రూపుమాపుతామన్నారు. 2014 కంటే ముందు మహిపాల్‌రెడ్డి ఆస్తులు, స్థితిగతులను పరిశీలించాలని కోరారు. కాట శ్రీనివాస్‌గౌడ్ వైపు ధర్మం ఉంటే.. మహిపాల్ వైపు అధర్మం ఉందని అభిప్రాయపడ్డారు. కాట శ్రీనివాస్‌కు అశేష జనాధారన ఉందని, ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని జోస్యంచెప్పారు. డిసెంబరు 9న ఎల్బీ స్టేడియంలో 9.30 గంటలకు ఇందిరమ్మ రాజ్యం రాబోతోందని, ఈ ఉత్సాహం ఇలాగే కొనసాగాలని తెలిపారు. మెదక్ పార్లమెంటు పరిధిలో 1100 పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత ఇందిరమ్మదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందంటూ కేసీఆర్ అంటున్నాడని, కేసీఆర్ సొంత గ్రామమైన చింతమడకకు రోడ్లు, నీటి సౌకర్యంతో పాటు నువ్వు చదువుకున్న బడిని సైతం కాంగ్రెస్ కట్టించిందంటూ చెప్పుకొచ్చారు. స్థానికంగా ఉన్న ట్రిపుల్ ఐటీని కాంగ్రెస్ ఇచ్చిందని, హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చి.. ఓఆర్ఆర్, ఫార్మా కంపెనీలు, కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడం.. వ్యవసాయ శాస్త్రవేత్తలను తయారు చేసింది కాంగ్రెస్ కాదా..? అంటూ ప్రశ్నించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే నాంపల్లి దర్గా, బిర్లా మందిర్ మెట్ల మీద కేసీఆర్ కుటుంబం బిచ్చమెత్తుకుని బతికేటోళ్లని మండిపడ్డారు. నాడు రబ్బర్ చెప్పులు లేనోళ్లు నేడు హెలికాప్టర్, బెంజ్ కార్లలో ఏలా తిరుగుతున్నారని నిలదీశారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని, అక్కడ కేసీఆర్‌ను, ఇక్కడ మహిపాల్‌రెడ్డిని బొందపెట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్?ఎస్? నేతలు ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్? హయాంలోనే ఉమ్మడి మెదక్? జిల్లా అభివృద్ధి జరిగిందన్నారు. పదేళ్లు కేసీఆర్?ను తెలంగాణను లూటీ చేశారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్? అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్? అధికారంలోకి రావడంతోనే గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్నో దుర్ఘటనలు జరిగాయని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిఅన్నారు. ఏ ప్రభుత్వ పాలనకైనా మీరే పునాదులని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు పడిన అవస్థలు తెలుసని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# విజయభేరి సభలో నిరుద్యోగులకు భరోసా అందిస్తాం -రాహుల్ గాంధీ

ఆందోల్)
విజయభేరి సభలో నిరుద్యోగులకు భరోసా అందిస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. ఆదివారం విజయభేరి సభలో మాట్లాడిన రాహుల్ గాంధీ దొరల సర్కార్ టిఆర్ఎస్ ఎంఐఎం బిజెపి ఒకటయ్యాయని ఏఐసీసీ రాహుల్ గాంధీ అన్నారు. పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లలో అవినీతి జరిగిందని కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులో అక్రమంగా సంపాదించుకున్నాడని రాహుల్ గాంధీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేద వాళ్లకు ప్రతి సంక్షేమ పథకాలు అందుతాయని. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ సౌకర్యం కల్పిస్తామని తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ప్రతి మండలానికి ఒక కాలేజీ ఏర్పాటు చేస్తానని అన్నారు దళిత బంధు స్కీములో ఒక్కొక్క నియోజకవర్గంలో ఎమ్మెల్యేలకు రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకున్నారని అన్నారు ఆందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం అభ్యర్థి దామోదర రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఇచ్చిన తెలంగాణ నమ్మకుండా కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె జీవించాలని ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గ అభ్యర్థి దామోదర రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం యువ నాయకురాలు దామోదర త్రిష ఆందోళన నియోజకవర్గం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెహబూబ్ సాని దర్గాలో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు




బొల్లారం) మున్సిపాలిటీ పరిధిలోని బీ.సీ కాలనీకి చెందిన మహబూబ్ సాని దర్గాలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి చాదర్, పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ముస్లిం మైనార్టీ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దర్గా అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ స్థానిక నాయకులు వెంకట్ నాగరాజు వెంకటయ్య నరేందర్ గౌస్ , దిగంబర్, శైలేష్ స్థానిక ముస్లిం మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# తండ్రి కోసం తనయుడి ఆరాటం సంగారెడ్డిలో చింత సాయినాథ్...

సంగారెడ్డి నవంబర్ 26
సంగారెడ్డి నియోజకవర్గం, సంగారెడ్డి పట్టణంలో, ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి లోని మెథడిస్ట్ చర్చ్, సౌందర్య సీయోను చర్చి,లో ప్రార్థనల్లో పాల్గొన్నారు .అక్కడి పాస్టర్లు సత్యపాల్, విజయ్ పాల్, ప్రార్థనలు చేశారు . ప్రభు దీవెనలు పొంది, నియోజకవర్గంలోని టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు నిశ్చయమని, గెలుపు కోసం, ప్రభు దీవెనలు ఉన్నాయని, ఆయన దీవెనలతో మీ వెంటే మేమున్నామన్నారు. కార్యక్రమంలో చింత సాయినాథ్ యువ సైన్యం అధ్యక్షులు కే రవి సంఘం ప్రవీణ్ కుమార్, అశ్విన్ అభిమానులు పాస్టర్లు, పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

**- రాచయ్య స్వామి బీఅర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు**



ఝరాసంగం మండల పరిధిలోని చిల్కేపల్లి గ్రామంలో ఆదివారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రాచయ్య స్వామి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్ రావు ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ కారు గుర్తు కు ఓటు వేసి మరొకసారి ఎమ్మెల్యే మాణిక్ రావు ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరా సత్యనారాయణ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం



మునిపల్లి) అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్?కు మద్దతుగా ఆదివారంనాడు మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో జడ్?పీటీసీ పైతరస మీనాక్షి స సాయికుమార్? , ? బీఆర్ఎస్? రాష్ట్ర నాయకుడు పైతరసాయికుమార్?, బీఆర్ఎస్? నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకుఓటు వేసి ఎమ్మెల్యే క్రాంతికిరణ్?ను మరోసారి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అలాగే సీఎం కేసీఆర్? ప్రవేశ పెట్టిఅందిస్తున్న పథకాలను ప్రజలకు వారు వివరించారు. అనంతరం పలువురు బీఆర్?ఎస్?లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైతర మొగులయ్య, జలాల్ పటేల్, గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాతరి మాణయ్య, మాజీ ఉపసర్పంచ్ తుడుం దుర్గయ్య, రైతుబంధు అధ్యక్షులు యాదయ్య గౌడ్, యువనాయకులు గాండ్ల నరేష్, ఫరూక్ పటేల్ , తుడుం సుభాష్, వార్డ్ మెంబర్స్ బుర్ర సురేష్, కలాల్ అంజయ్య గౌడ్, నాయికోటి జగదేశ్వర్, చీలపల్లి ఎక్బాల్, కో అప్షన్ మెంబర్ మంగలి ఆనంద్, బేగరి భాస్కర్, చాకలి నర్సింలు , బుర్ర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింట ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు





సంగారెడ్డికంగ్టి నవంబర్ 26 ఇంటింట ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఇంటింట వృద్ధులను స్థానికులను ఆప్యా%శీ%గా పలకరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు ఎస్ సి వాడల్లో ప్రచారం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు శివరాథోడ్, పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి మాజీ సర్పంచ్ బీమాప్ప మాజీ జెడ్పిటిసి సర్దార్, బి హనుమంతు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మార్పీఎస్ టీఎస్,కంగ్టి సీనియర్ నాయకులు మనోజ్ పటేల్ ఎస్సీ యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ సీనియర్ నాయకులు విజయ్ నాయకులు కాలే రాజు మల్లేష్ మనోహర్

# ఉసిరి చెట్టుకు పూజలు..

నారాయణ ఖేడ్)వైకుంఠ చతుర్దశి పురస్కరించుకొని పట్టణానికి పట్టణంలోని మహిళలు ఫారెస్ట్ ఆఫీస్ ఆవరణలోని ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి నెయ్యి వత్తులు ముట్టించి 108 ప్రదక్షిణలు చేశారు. అత్యంత పవిత్రమైన కార్తీకమాసంలో దీపారాధన చేస్తే అందరూ సుఖశాంతులతో ఉంటారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

